శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

కోరుట్ల, సెప్టెంబర్ 16 : వినాయక నిమజ్జన వేడుకల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ సురేశ్ బాబు హెచ్చరించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో సోమవారం మండప నిర్వాహకులకు శోభాయాత్ర వరుస క్రమ నంబర్లను కేటాయించి అందజేశారు. మంగళవారం పట్టణంలో నిర్వహించే వినాయకుడి శోభాయాత్రలో పాల్గొనే మండప నిర్వాహకులు సాయంత్రం 4 గంటలలోపు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి విగ్రహాలు తీసుకురావాలని సీఐ సూచించారు.

దర్మపురిలో ఏర్పాట్ల పరిశీలన..

ధర్మపురి : ధర్మపురిలో మంగళవారం నిర్వహించే గణపతి నిమజ్జనోత్సవ ఏర్పాట్లను సోమవారం సీఐ రాంనర్సింహారెడ్డి పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లతో పాటు గోదావరి ఒడ్డున ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్ మండపాల నిర్వాహకులు ఇచ్చిన సమయానికి నిమజ్జనోత్సవానికి బయలుదేరాలన్నారు. ప్రశాంత వాతావరణంలో గణనాథుల విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. ఎస్ఐ మహేశ్ ఉన్నారు.

నర్సన్న సన్నిధిలో హాస్య నటుడు రమేశ్ పూజలు

రమేశ్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

ధర్మపురి, సెప్టెంబర్ 16: లక్ష్మీనర్సింహా స్వామివారి సన్నిధిలో సినీ హాస్య నటుడు రమేశ్ (తాగుబోతు రమేశ్) సోమవారం స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం వారికి దేవస్థానంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు.

చిన్నారులకు గల్ఫ్ కార్మికుల ఆర్థిక సాయం

సారంగాపూర్, సెప్టెంబర్ 16 : మండలంలోని అర్పల్లికి చెందిన బోండ్ల బాపు కూతురు జలను కొడిమ్యాల మండలంలోని గౌరాపూర్ గ్రామానికి చెందిన జిట్టవేణి మహేశ్‌తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. బ్రెయిన్ క్యాన్సర్‌తో తల్లి జల మృతి చెందడంతో చిన్నారులను ఆదుకోవాలనే ఉద్దేశంతో అర్పల్లి గ్రామంలోని గల్ఫ్ కార్మికులు మానవతా దృక్పథంతో స్పందించారు. గొల్లపెల్లి రాము, బద్దినపెల్లి శంకర్, గుండారపు రాజేశంలు వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. కొండసాగర్, అంగపెల్లి చంద్రశేఖర్, జుంజురు నరేశ్, ఎండబెట్ల కిరణ్, కాశవేని మహేశ్ గల్ఫ్ కార్మికులు అందరు ఏకమై వారి వంతుగా డబ్బులు జమచేశారు. వారితో పాటు గ్రామంలోని స్నేహితులు, గ్రామస్తుల సహకారంతో జమ చేసిన రూ. 1,37,500 ఇద్దరు కూతుళ్ల పేరున ఎల్ఐసీ ఏజంట్‌కు అందించగా ఒక్కొక్కరి పేరున రూ. 51, 200, ఫిక్స్ డిపాజిట్ చేశారు. మిగిలిన రూ. 35,000 పిల్లల ఖర్చులకు తండ్రి మహేశ్‌కు అందజేశారు. గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికులు, గ్రామస్తులు స్పందించి సహాయం అందించినందుకు గల్ఫ్ కార్మికులకు, గ్రామస్తులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మేడిపల్లి, సెప్టెంబర్ 16 : భీమారం మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన కొత్తపల్లి భాస్కర్‌కు మంజూరైన రూ. 25 వేలు, పిడుగు రాజరెడ్డి (బక్కన్న) కు రూ.60 వేలు సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు మంజూరయ్యాయి. కాగా, సోమవారం కాంగ్రెస్ నాయకులు కుటుంబసభ్యులకు అందజేశారు. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి భూరం అరుణ్, నాయకులు కొత్తపల్లి అజయ్‌కుమార్, ఎండీ మక్బూల్, గడ్డం జీవన్ రెడ్డి, ఎండీ చాంద్‌పాషా, కాటిపల్లి శేఖర్‌రెడ్డి, రాజరెడ్డి పాల్గొన్నారు.

పూజా సామగ్రి విక్రయానికి వేలం పాటలు

కోరుట్ల, సెప్టెంబర్ 16: పట్టణంలోని సాయిరామ దేవాలయంలో సోమవారం పూజ సామగ్రి విక్రయానికి దేవాదాయ శాఖ అధికారులు బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో జిల్లా దేవాదాయ, ధర్మదాయ శాఖ పర్యవేక్షకులు రాజమొగిలి సమక్షంలో జరిగిన బహిరంగ వేలం పాటల్లో కొబ్బరి కాయలు, పూజా సామగ్రి, పూలు, పూల దండలు విక్రయ హక్కు కోసం, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొనే హక్కు కోసం బహిరంగ వేలం పాటలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అన్ని రకాల పూజ సామగ్రి కోసం హెచ్చు పాటదారుడైన కోటగిరి సురేశ్‌కు విక్రయ హక్కులు కల్పించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కాంతారెడ్డి తెలిపారు. గతేడాది కంటే ఈ ఏడా బహిరంగా వేలం ద్వారా రూ. 2 లక్షల 10 వేల అధిక ఆదాయం ఆలయానికి సమకూరిందని ఈవో పేర్కొన్నారు.

వేలం పాటలు నిర్వహిస్తున్న అధికారులు

మారుతీనగర్ : వట్టివాగులో గణనాథుడి నిమజ్జనం

కొడిమ్యాల : నృత్యాలతో నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

భీమారం : నిమజ్జనానికి తీసుకెళ్తున్న యూత్ సభ్యులు

సారంగాపూర్ : పెంబట్ల శ్రీదుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో ..

గణపయ్యకు వీడ్కోలు

- భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు పూజలు
- విగ్రహాలను జలాశయాల్లో నిమజ్జనం చేసిన భక్తులు

నవరాత్రులు విశేష పూజలందుకున్న వినాయకుడికి సోమవారం వీడ్కోలు పలికారు. 'గణపతి బప్పా మోరియా'.. 'జై బోలో గణేశ్ మహరాజ్‌కీ.. జై' అంటూ భక్తులు హోరెత్తించారు. ఈ సందర్భంగా విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో విగ్రహాలను ఊరేగిస్తూ కనుల పండువలా శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం సమీపంలోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. పోలీసుల పర్యవేక్షణలో గణేశ్ నిమజ్జనాలు జరిగాయి.

జగిత్యాల, సెప్టెంబర్ 16 : జిల్లా కేంద్రంలో సోమవారం భక్తుల కోలాహలం మధ్య నిమజ్జన వేడుకలు నిర్వహించారు. గణనాథులను డప్పు చప్పుళ్ల మధ్య కొత్త బస్టాండ్, తహసీల్ చౌరస్తా, టవర్ సర్కిల్ మీదుగా వెళ్లి చింతకుంట చెరువులో నిమజ్జనం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు. కాగా, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ రఘుచందర్, పట్టణ సీఐ వేణుగోపాల్, మున్సిపల్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

మారుతీనగర్‌లో..

మారుతీనగర్ : పట్టణంలోని వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వెళ్లి రావయ్య గణపయ్యా అంటూ ఆయాకుల, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. పలు వినాయక మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చావిడి చౌరస్తా వద్ద భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉట్టికొట్టి వినాయక నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు. మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు గణనాథుని శోభాయాత్రను కులమాతాలకు అతీతంగా అసోసియేషన్ సభ్యులు నిర్వహించి నిమజ్జనం చేశారు. బాలకిషన్‌నగర్ కాలనీ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లడ్డూ వేలం పాటలో రూ. 3501కు కలికోట శ్రీకాంత్, వెల్లుల్ల నవీన్ పొందారు. గోండు కళాకారుల నృత్యాలు, చిన్నారులు, మహిళల కోలాటాలు, పలు భజనమండలీల సంకీర్తనల మధ్య గణనాథునిడి విడ్కోలు పలుకుతూ చావిడి నుంచి పాతబస్టాండ్ మీదుగా వట్టి వాగు వరకు నిమజ్జన శోభాయాత్ర కొనసాగింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈయేడు టీం ఎస్ఎంఎఫ్ ఆధ్వర్యంలో ఎడ్లబండిపై గణనాథుడి శోభాయాత్రను నిర్వహించారు. నిమజ్జన ఉత్సవాల్లో ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మోహన్ సిబ్బంది ప్రత్యేక బృందాలు, వైద్య సిబ్బందితో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డీఎస్పీ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయగా, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్ పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా కుల, యువజన సంఘాల సభ్యులు, మున్సిపల్ అధికారులు,సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐలు చిరంజీవి, రాజు, పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెల్లుల్లలో..

మెట్‌పల్లి రూరల్ : మండలం వెల్లుల్లలో వినాయక నిమజ్జనోత్సవం ఘనంగా జరిగింది. యువజన, కుల సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకులను పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. మండలంలోని బండలింగాపూర్, జగ్గసాగర్, వేంపేట, ఆత్మకూర్ గ్రామాల్లో పలు మండపాల నిర్వాహకులు వినాయక నిమజ్జనం చేశారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం : మండలంలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల నిర్వాహకులు శోభాయాత్రగా గణనాథులను తీసుకెళ్లి గ్రామశివారులోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

రాయపట్నంలో..

ధర్మపురి రూరల్: మండలంలోని రాయపట్నం వద్ద సోమవారం గణపతి నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరిగింది. మండలంలోని పలు గ్రామాలతో పాటు ధర్మారం, చొప్పదండి మండలాలకు చెందిన గణపతి మండపాల నిర్వాహకులు గణనాథులను ట్రాక్టర్లపై తీసుకెళ్లి రాయపట్నం వద్ద గోదావరినదిలో నిమజ్జనం చేశారు. జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ ఏర్పాట్లతో పాటు నిమజ్జనోత్సవాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఎంపీవో నరేశ్ ఉన్నారు.

పెగడపల్లి మండలంలో ..

పెగడపల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని వినాయక మండపాల్లో తొమ్మిరోజుల పాటు ప్రత్యేకపూజలు, అన్నదానాలు చేశారు. అనంతరం వివిధ వాహనాల్లో వినాయ ప్రతిమలను ఊరేగింపుతో తీసుకెళ్లి స్థానిక చెరువులో నిమజ్జన చేశారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్ వేడుకలను పర్యవేక్షించగా, ఎస్సై రవికిరణ్ బందోబస్తు చేపట్టారు.

కొడిమ్యాలలో..

కొడిమ్యాల : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వినాయక నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. వినాయక విగ్రహాల ఎదుట సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం నిమజ్జనం చేశారు. మండల కేంద్రంలో సాయినగర్, అంగడి బజార్. వివేకానంద యూత్ సభ్యులు నిమజ్జనం చేశారు.

సంప్రదాయబద్ధంగా వినాయక నిమజ్జనం

కథలాపూర్ : మండలంలోని చింతకుంట, భూషణరావుపేట, తాండ్రాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన వేడుకలు సోమవారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. నిర్వాహకులు సంప్రదాయ వస్త్ర ధారణ చేసి, భజనలతో శోభాయాత్ర నిర్వహించారు. వారిని శ్రీసత్యానందాశ్రమ ఆచార్యులు శ్రీవిశోకతీర్థ స్వామి అభినందించి సన్మానించారు.

మేడిపల్లిలో..

మేడిపల్లి : మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గణేశుడి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, యూత్ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సారంగాపూర్‌లో..

సారంగాపూర్: మండలంలోని రేచపల్లి, బట్టపల్లి, పోతారం, సారంగాపూర్, పెంబట్ల, కోనాపూర్, లక్ష్మీదేవిపల్లి, అర్పల్లి, రంగపేట, బీర్‌పూర్, నర్సింహులపల్లి, తుంగూర్, కొల్వాయి తదితర గ్రామాల్లో నిమజ్జన వేడుకలు నిర్వహించారు. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పెంబట్ల దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయ ఆలరణలో ఏర్పాటు చేసిన వినాయకుడికి ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేసి, నిమజ్జనం చేశారు.

జగిత్యాల రూరల్‌లో..

జగిత్యాల రూరల్ : జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో గణేశ్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. మండలంలోని తక్కళ్లపల్లి, కల్లెడ, హబ్సీపూర్, సోమన్‌పల్లి, అర్బన్ మండలంలోని మోతే గ్రామాల్లో నిమజ్జనం చేశారు.

జగిత్యాల రూరల్ : మండలంలోని మోతే గ్రామంలో..

జగిత్యాల : వినాయక శోభాయాత్రలో నృత్యాలు

మారుతీనగర్ : వినాయక శోభాయాత్రలో వైఎస్ఏ సభ్యులు, కళాకారులు

జగిత్యాల : వినాయక నిమజ్జనానికి తరలుతున్న భక్తులు

జగిత్యాల : వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న భక్తులు

మారుతీనగర్: భక్తుల సౌకర్యార్థం తాగునీటి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన మైనార్టీ యూత్ సభ్యులు

మెట్‌పల్లి రూరల్: వెల్లుల్లలో గణపతి, రావణాసుర వేషధారులతో నిమజ్జనానికి తరలుతున్న బొజ్జగణపయ్య

ధర్మపురి రూరల్ : రాయపట్నం వద్ద నిమజ్జనం చేస్తున్న భక్తులు

పెగడపల్లి : మండల కేంద్రంలోని చెరువులో నిమజ్జనం చేస్తున్న భక్తులు

కథలాపూర్: భజనలతో వికాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న మండప నిర్వాహకులు

గణపతి లడ్డూల వేలం

జగిత్యాల : లడ్డూను తీసుకెళ్తున్న లవంగ రంజిత్

జగిత్యాల రూరల్: లడ్డూను దక్కించుకున్న సంతోషిరావు

జగిత్యాల, సెప్టెంబర్ 16 : జిల్లా కేంద్రంలో పలు మండపాల్లో గణపతి లడ్డూల వేలం వేశారు. వైశ్యభవన్‌లో ప్రతిష్ఠించిన గణనాథుడి వద్ద లడ్డూ వేలం వేయగా, శ్రీ సుదర్శన్ ఇంజనీరింగ్ కంపెనీ అధినేతలు ఎలిమిల్ల మల్లికార్జున్, సంగెం భూమయ్యలు రూ.70,011కు దక్కించుకున్నారు. అలాగే లక్ష్మీ గణేశ్ మందిరంలో గణపతి లడ్డూ రూ.1,34,116కు లవంగ రంజిత్ దక్కించుకున్నారు. రెడ్డి జన సంక్షేమ సంఘం గణేష్ ఉత్సవ కమిటీ లడ్డూ వేలం వేయగా, జిల్లాల నారాయణ రెడ్డి-పద్మలు రూ. 51,116 దక్కించుకున్నారు.

వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో..

జగిత్యాల రూరల్: వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో పద్మనాయక మండపంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద సోమవారం లడ్డూను వేలం వేయగా, పోటాపోటీగా వేలంలో పాల్గొని అంబారిపేటకు చెందిన అన్నమనేని సంతోష్ రావు-అజిత రూ. 1,77,300లకు లడ్డును దక్కించుకున్నారు. అనంతరం శోభయాత్రను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు, ప్రధానకార్యదర్శి వేణుగోపాల్ రావు, కోశాధికారి దామోధర్ రావు, ఉత్సవ కమిటీ సభ్యులు సుధాకర్ రావు, కోశాధికారి ఆనంద రావు, ప్రదాన కార్యదర్శి వెంకటేశ్వర్ రావు, సునీల్ రావు, మాజీ అధ్యక్షుడు పురుసోత్తం రావు, ముప్పాల రాంచందరర్ రావు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాయికల్‌లో..

రాయికల్ : పట్టణంలోని వందేమాతరం యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి వద్ద పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకుడు దావ సురేశ్, ఎస్సై అశోకు ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు వారిని సన్మానించారు. రాయికల్ సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక లడ్డు వేలం పాటలో వినాయక లడ్డూను జిల్లాల నాగరాజు-సుస్మిత దంపతులు రూ. 32,001కు దక్కించుకున్నారు.

మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా గోపిక బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు తీసుకుంటున్న గోపిక

వెల్గటూర్, సెప్టెంబర్ 16 : వెల్గటూర్ మార్కెట్ కమిటీ నూతన చైర్‌పర్సన్‌గా గుండాటి గోపిక-జితేందర్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని ఇటీవల ప్రభుత్వం ప్రకటించగా ప్రమాణ స్వీకార అనంతరం సోమవారం ఏఎంసీ కార్యాలయంలో గోపిక తన పాలకవర్గంతో కలిసి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సిబ్బంది ఆమెను సన్మానించారు. వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి, కార్యదర్శి వేముల హరి కృష్ణ, ఎండపల్లి ప్యాక్స్ చైర్మన్ రాంరెడ్డి డైరెక్టర్స్ పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం అందజేత

సాయంను అందజేస్తున్న తండావాసులు

మల్లాపూర్, సెప్టెంబర్ 16 : మండలంలోని వేంపల్లిలోని లక్ష్మీతండాకు చెందిన గుగ్లావత్ పాండు నాయక్ ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి జగిత్యాలలోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన పాండు నాయక్‌కు తం డావాసులు అండగా నిలిచి, రూ.20 వేల నగదును సోమవారం అందజేశారు. ఇక్కడ తండావాసులు అనిల్, భూమ్‌లాల్ పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో కోచ్ రమేశ్

కరాటే పోటీల్లో ఒకినవా క్రీడాకారుల ప్రతిభ

కోరుట్ల, సెప్టెంబర్ 16 : పట్టణంలోని ఒకినవా కరాటే అకాడమీకి చెందిన క్రీడాకారులు ఆల్ ఇండియా కరాటే పోటీల్లో ప్రతిభ చూపారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఛాంపియన్స్ కరాటే డో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో క్రీడాకారులు దీక్షిత్, శంకర్ బంగారు పతకాలు సాధించినట్లు కోచ్ అల్లె రమేశ్ సోమవారం తెలిపారు. టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ప్రసన్న కుమార్, టీవీ నటుడు సెల్వమణి బహుమతులు అందజేశారు.

వారోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ ..

మేడిపల్లి, సెప్టెంబర్ 16 : మండలంలోని కొండాపూర్‌లో సోమవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల వేడుకల కరపత్రాలను సీపీఐ నాయకులు ఎర్రండి భూమయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ నెల 20న కోరుట్ల పట్టణంలోని ప్రభాకర్ భవన్‌లో నిర్వహించే వారోత్సవాల్లో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు హన్మంతు, గంగారాజం, రవీందర్ పాల్గొన్నారు. ఫైల్

ఘనంగా విశ్వకర్మ జయంతి

మల్లాపూర్, సెప్టెంబర్ 16 : మండలంలోని కొత్తదాంరాజ్‌పల్లిలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం విశ్వకర్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి సంఘం సభ్యులు ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విశ్వకర్మ సంఘం మండలాధ్యక్షుడు ఇల్లెందుల వేణుగోపాలచారి మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని కుల వృత్తులకు విశ్వకర్మనే గురువని తెలిపారు. ఇక్కడ సంఘం అధ్యక్షుడు ఇల్లెందుల శంకర్, గణేశ్, నాయకులు కమలాకర్‌రెడ్డి, నవీన్, కాంతయ్యాచారి, సాయిలు, నరేశ్, హరీశ్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు చేస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

మండపాల్లో ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

కోరుట్ల : పట్టణంలో గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

సారంగాపూర్ : అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

మేడిపల్లి/కోరుట్ల/సారంగాపూర్, సెప్టెంబర్ 16 : సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆయా మండపాల్లో సోమవారం నిర్వాహకులు, భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో వినాయకుడికి గరకతో అలంకరణలు, ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని రంగపేటలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వినాయకున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద అన్నదానం చేశారు. ఆయా గ్రామాల మండపాల నిర్వాహకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కోరుట్ల పట్టణంలో వినాయక చవితి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన పలు గణేశ్ మండపాల వద్ద మండప నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల వద్ద గణేశుడికి 108 రకాల నైవేద్యాలను భక్తులు సమర్పించారు. కార్యక్రమంలో మండప నిర్వాహకులు, యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. మేడిపల్లి మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. యూత్ సభ్యులు, కుల సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు